RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
శనివారం 10 మే 2025
quicktodaynews.com


## త్రివిధ దళాల విజయానికి ప్రత్యేక పూజలు





**శివ్వంపేట మే 9 (క్విక్ టు డే న్యూస్)**

భారత్-పాక్ సరిహద్దులో కొనసాగుతున్న ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని కోరుతూ మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చాకరిమెట్లలోని శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయంలో శాతగట్టాభిషేకం నిర్వహించారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. హనుమన్ ఉపాసకుడు దుర్గాప్రసాద్ స్వామి నేతృత్వంలో ప్రత్యేక పూజలు, హారతులు చేపట్టారు. నర్సాపూర్ అయ్యప్ప మారుతి క్లాత్ స్టోర్ యజమాని ఆంజనేయులు సహకారం అందించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ఆంజనేయ శర్మ, ఆలయ ప్రధాన అర్చకుడు శాస్త్రుల దేవదత్త శర్మ ఈవో శ్రీనివాస్, సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన కట్ట మల్లేష్ గౌడ్







**వేములపల్లి, మే 09 (క్విక్ టుడే న్యూస్)**

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో కే.యమ్ యూవసేన ఆధ్వర్యంలో ఇంటర్ మొదటి మరియు రెండో సంవత్సరం ఉత్తీర్ణ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు హార్దిక శు భాకాంక్షలు తెలిపి, వారిని శాలువ తో సత్కరించిన మాజీ సర్పంచ్ కట్ట మల్లేష్ గౌడ్. ఈ కార్యక్రమంలో శెట్టిపాలెం బి.ఆర్.యస్ గ్రామ శాఖ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, మాజీ పి.ఏ.సి.యస్ చైర్మన్ కాట్రగడ్డ గోపాలరావు, పి.ఏ.సి.యస్ మాజీ వైస్ చైర్మన్ చిరుమర్రి నాగయ్య, పి.ఏ.సి.యస్ వైస్ చైర్మన్ పెద్దపంగా సైదులు, బంటు రాము, నక్క శ్రీధర్, కలికూరి వేణు, చెంచు, ఎర్రబెల్లి చంటి, బంటు మణి, నక్క మణి శివ సాయి, మణి, సాయి, శివమణి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ జవాన్‌కు ఘన నివాళులు





**రాచకొండ కమిషనరేట్, మే 9 (క్విక్ టుడే న్యూస్):**

మావోయిస్టుల కాల్పుల్లో వీర మరణం పొందిన మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని ఘట్కేసర్ కు చెందిన రాచకొండ ఏఆర్ జవాన్ తిక్క సందీప్ భౌతిక కాయాన్ని రాచకొండ సీపీ సందర్శించారు. సీపీతో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తదితరులు సందీప్ భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డి భౌతికకాయాన్ని కూడా రాచకొండ సిపి సందర్శించి నివాళులు అర్పించారు.

# తొర్రూరు పట్టణ అభివృద్దే నాతొలి ప్రాధాన్యత

### పాలకుర్తి నియోజకవర్గం


### శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి







**హైదరాబాద్ మే 09(క్విక్ టుడే న్యూస్)**



తొర్రూరు పట్టణ అభివృద్ధి నా మొదటి ప్రాధాన్యత అని ప్రజల నమ్మకాన్ని నిల బెట్టుకోవడమే నా లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో పట్టణాభివృద్ధిలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీలపై, అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి స్వయంగా పరిశీలించి సమీక్ష సమావేశాలు నిర్వహించి రెండు నెలల వ్యవధిలో తొర్రూర్ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుండి 10 కోట్లకు సమానం గల నిధులను సాధించి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఇంకా చేయవలసిన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను హైదరాబాదులో కలుసుకొని అవసరమైన నిధుల కోసం విజ్ఞప్తి చేయగా అందుకు వారు మేము చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు స్పందించి తొర్రూరు పట్టణ అభివృద్ధి కొరకు 9 కోట్ల 46 లక్షల నిధులు మంజూరీ చేశారని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల సహకారంతో అధికారుల సమన్వయం తో ఏ పనినైనా ఇలాగే కొనసాగిస్తానని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా లక్ష్యం అని అన్నారు. అనంతరం స్థానిక ప్రజలు ఎమ్మెల్యే చేస్తున్న కృషిని పట్టుదలను చూసి అభినందించారు,కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంట నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి నిధులు సాధించడంలో తొర్రూరు పట్టణ అభివృద్ధిలో క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు.

# జర్నలిస్టు సహాయనిధి చెక్కు అందజేత




**హైదరాబాద్ మే 09(క్విక్ టుడే న్యూస్)**

అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టుకు ఆర్థిక సహాయంగా రాష్ట్ర మీడియా అకాడమీ నుంచి రూ.లక్ష చెక్కు అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం హైదరాబాదులో అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే హెచ్ 143 మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి సిరికొండ విక్రమ్ కుమార్ మాట్లాడుతూ..బోగోజు సురేష్ మృతి చెందడం బాధాకరమని ఆయన కుటుంబానికి అండగా ఉండాలని సహాయనిధి అందే వరకు తమ వంతుగా కృషి చేశామని వెల్లడించారు. తోటి జర్నలిస్ట్ మిత్రులకి అండగా ఉండాలని ఉద్దేశంతో అందుకు అవసరమయ్యే విధి విధానాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సహాయనిది వచ్చేంతవరకు కృషి చేశామని భవిష్యత్తులో ఏ జర్నలిస్ట్ కుటుంబానికైనా అండగా ఉంటూ ఇదే విధంగా సహకరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు బోగోజు భద్రయ్య చారి, పలువురు పాత్రికేయులు,అకాడమీ సభ్యులు హాజరయ్యారు.

